## సింహాద్రి నాథుని దర్శించుకున్న హైకోర్ట్ న్యాయమూర్తి

**విశాలాంధ్ర - సింహాచలం :** ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీ వరాహ లక్ష్మీ నృసింహ స్వామి వారిని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర హై కోర్టు న్యాయమూర్తి జస్టిస్ వెంకట జ్యోతిర్మయి దంపతులు దర్శించుకున్నారు. వారికి ఆలయ సహాయ కార్యనిర్వాణ అధికారి ఆనంద్ కుమార్ పూలమాల అందజేసి ఘన స్వాగతం పలికారు. తొలుత న్యాయమూర్తి కప్ప స్తంభం ఆలింగనం చేసుకుని స్వామివారికి తమ గోత్ర నామాలతో సంకల్పం చెప్పించారు. దర్శనానంతరం వేద పండితులు ఆశీర్వచనం పలికారు. ఏఈఓ స్వామివారి శేష వస్త్రంతో సత్కరించి స్వామివారి చిత్ర పటం, తీర్థ ప్రసాదాలు అందజేశారు.

# నరేంద్రనగర్ ప్రధాన గెడ్డకు మెస్ ఏర్పాటు చేయండి

### జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్

**విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం :** నరేంద్ర నగర్ ప్రధాన గెడ్డలో స్థానిక ప్రజలు వ్యర్థాలు వేయకుండా గెడ్డకు ఇరువైపులా మెస్ ను ఏర్పాటు చేయాలని జీవీఎంసీ కమిషనర్ డాక్టర్ పి.సంపత్ కుమార్ జీవీఎంసీ ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు. శనివారం ఆయన క్షేత్రస్థాయి పర్యటనలో భాగంగా 5వ జోన్ 43వ వార్డు పరిధిలోని నరేంద్రనగర్, ఎంఎస్ఎఫ్-5, తాటి చెట్ల పాలెం హైవే వద్ద ఉన్న అన్న క్యాంటీన్ తదితర ప్రాంతాలలో వార్డు కార్పొరేటర్ పెద్దిశెట్టి ఉషశ్రీ తో కలిసి పర్యటించారు. వార్డు కార్పొరేటర్ వార్డులోని పలు సమస్యలైనా నరేంద్ర నగర్ గెడ్డకు మెస్ ఏర్పాటు, వీధిలో ఉన్న ఐరన్ బ్రిడ్జి తొలగించి ఆర్.సి.సి బ్రిడ్జి నిర్మాణం, పలు వీధులలో విద్యుత్ దీపాలతో కూడిన ఎలక్ట్రికల్ పోల్స్ ను ఏర్పాటు చేయాలని కమిషనర్ కు సూచించారు. ఈ సందర్భంగా జీవీఎంసీ కమిషనర్ నరేంద్ర నగర్ లోని ప్రధాన గెడ్డలో స్థానిక ప్రజలు వ్యర్థాలు వేయకుండా గెడ్డకు ఇరువైపులా మెస్ ను ఏర్పాటు చేయాలని వీధుల్లో ఉన్న ఇనుప బ్రిడ్జి స్థానం లో మంజూరైన ఆర్.సి.సి బ్రిడ్జి నిర్మాణ ప్రతిపాదనలను పరిశీలించి ప్రారంభించాలని పర్యవేక్షక ఇంజనీరు సంపత్ కుమార్ ను ఆదేశించారు. కాలనీలోని పలు చోట్ల విద్యుత్ దీపాలతో కూడిన ఎలక్ట్రికల్ పోల్స్ లేనందున ఇంతవరకు ఎలక్ట్రికల్ పోల్స్ ఏర్పాటుకు ప్రతిపాదనలు ఎందుకు చేయలేదని ఎమినిటీస్ కార్యదర్శి పై ఆగ్రహం వ్యక్తం చేశారు. వెంటనే విద్యుత్ పోల్స్, వీధిలైట్లు ఏర్పాటుకు ప్రతిపాదనలను సిద్ధం చేయాలని అధికారులను ఆదేశించారు. వార్డులో కేబుల్ మరియు విద్యుత్ వైర్లు అస్తవ్యస్తంగా వున్న వాటిని గమనించి ప్రజలకు ఎటువంటి ప్రమాదాలు జరగకుండా కేబుల్ ఆపరేటర్ల యాజమాన్యంతో మాట్లాడి వాటిని క్రమబద్ధీకరించాలని అసిస్టెంట్ సిటీ ప్లానర్ శాస్త్రిని ఆదేశించారు. వార్డులో ప్రతి ఇంటి నుండి చెత్త సేకరణ, గెడ్డలు, కాలువలలో వ్యర్థాలు తొలగింపు మొదలైన చర్యలు చేపట్టడంతో పాటు నిత్యం పర్యవేక్షించాలని ఎ.ఎమ్.ఒ.హెచ్ డా.సునీల్ కుమార్ ను కమిషనరు ఆదేశించారు. అనంతరం తాటిచెట్లపాలెం వద్ద ఉన్న ఎం ఎస్ ఎఫ్ -5 ను పరిశీలించి ఏ రోజు వ్యర్థాలు ఆ రోజు నిలవలేకుండా డంపింగ్ యార్డ్ కు తరలించాలని జోనల్ కమిషనర్ బి. రామును ఆదేశించారు. అలాగే సమీపంలో ఉన్న అన్న క్యాంటీన్ ను పరిశీలించి రోజుకు ఎంతమంది అన్నా క్యాంటీన్ వినియోగించుకుంటున్నారని ఆరా తీశారు. నిత్యం పరిశుభ్రమైన వాతావరణంలో ఆహారాన్ని అందించాలని నిర్వాహకులను ఆదేశించారు. జోన్ పరిధిలోని ఉన్న అన్ని అన్న క్యాంటీన్లను నిత్యం పర్యవేక్షించాలని జోనల్ కమిషనర్ ను కమిషనర్ ఆదేశించారు. ఈ పర్యటనలో జీవీఎంసీ కార్యనిర్వహక ఇంజనీర్లు మురళీకృష్ణ, తారా ప్రసన్న, శానిటరీ సూపర్వైజర్ జనార్ధన్, సానిటరీ ఇన్స్పెక్టర్లు, వార్డు సచివాలయం కార్యదర్శులు పాల్గొన్నారు.

## పవన్ కృషితోనే స్టీల్ ప్లాంట్‌కు ఊరట

### జనసేన ఎమ్మెల్యేలు స్పష్టం

**విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం :** విశాఖ ఉక్కు కర్మాగారంకు కేంద్రం ప్యాకేజీ ప్రకటించిన నేపథ్యంలో జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యేలు, పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు. ప్రధాని మోడీ, సిఎం చంద్రబాబు, డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ చిత్రాలకు పాలాభిషేకం చేశారు. అనంతరం ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా ఎన్టీఆర్ చిత్ర పటానికి జనసేన ఎమ్మెల్యేలు పార్టీ నేతలు నివాళులు అర్పించారు. జనసేన ఎమ్మెల్యేలు కొణతాల రామకృష్ణ, వంశీకృష్ణ శ్రీనివాస్ యాదవ్, పంచకర్ల రమేష్ బాబు సంయుక్తంగాగా మీడియా సమావేశంలో మాట్లాడుతూ స్టీల్ ప్లాంట్ కి కేంద్రం ప్రకటించిన ప్యాకేజ్ పై హర్షం వ్యక్తం చేస్తున్నాం అన్నారు. జన సేన అధినేత పవన్ కళ్యాణ్ కృషి తో స్టీల్ ప్లాంట్‌కి ఊరట లభించిందన్నారు. కూటమి నేతల కృషితో ఉక్కు పరిశ్రమ పునరుద్ధరణ వైపు అడుగులు వేస్తుందన్నారు. స్టీల్ ప్లాంట్‌కి కేంద్రం కోట్ల నిధులు ఇవ్వడానికి పవన్ కళ్యాణ్ ప్రధాన కారకులన్నారు. అనేక సార్లు స్టీల్ ప్లాంట్ కోసం ప్రధాని తో పవన్ కళ్యాణ్ మాట్లాడారని, కేంద్రం సహకారంతో కూటమి ప్రభుత్వం అనేక అభివృద్ధి కార్యక్రమాలతో ముందుకు వెళుతుందన్నారు. మోడీ విశాఖ పర్యటన తరువాత కొంత మంది చాలా ఎక్కువ మాట్లాడారని, సరైన సమయంలో ప్రధాని మోడీ సరైన నిర్ణయం తీసుకున్నారన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కు సొంత గనులు కూడా సాధించి దేశంలోనే నెంబర్ వన్ ప్లాంట్ గా చెయ్యడానికి కూటమి ప్రభుత్వం ముందు కెళ్తుందన్నారు. ప్లాంట్ పునరుద్ధరణ పనులు శరవేగంగా జరుగు తున్నాయని, క్యాప్టివ్ మైన్స్ కూడా సాధించేలా ఎన్డీయే శ్రమిస్తుందన్నారు. విడిపోయిన రాష్ట్రంలో అతి పెద్ద పరిశ్రమ విశాఖ ఉక్కును కాపాడుకోవాలని మోడీ ఈ ఆర్థిక ప్యాకేజి ఇచ్చారన్నారు. ఎలమంచిలి ఎమ్మెల్యే సుందరపు విజయ్ కుమార్, రాష్ట్ర కార్పొరేషన్ ఛైర్మన్ శివ శంకర్, పిఏసీ సభ్యులు తాతా రావు మీడియాతో పలు అంశాలు ప్రస్తావించారు. ఈ కార్యక్రమంలో వివిధ హోదాల్లో వున్న పార్టీ నేతలు, ఇన్చార్జులు, రాష్ట్ర నాయకులు, జిల్లా నాయకులు, జనసైనికులు పాల్గొన్నారు.

## స్టీల్ ప్లాంట్‌కు నిధులు తెచ్చిన కూటమినేతలకు ధన్యవాదాలు

**విశాలాంధ్ర - విశాఖ సిటీ :** స్టీల్ ప్లాంట్‌కు కేంద్రం నుంచి నిధులు తెచ్చిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్, కూటమి నేతలకు ఎంపీ శ్రీ భరత్ ధన్యవాదాలు తెలియజేశారు. శనివారం జిల్లా తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో ఏర్పాటుచేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ప్రధానమంత్రి ఈ నిర్ణయం తీసుకొని క్యాబినెట్ ని, ఒప్పించి ఈ ప్యాకేజీ ఇచ్చినందుకు ఆయనకి మా అందరి తరపున ధన్యవాదాలు చేస్తున్నానన్నారు. పబ్లిక్ సెక్టర్ సంస్థ పెట్టుబడి పెడితే ఎలాంటి రిటర్న్స్ వస్తాయో, కార్మికులు చూపించాల్సిన అవసరం ఉందన్నారు. ఎలాంటి మైన్స్ లేకుండే ప్రైవేట్ సంస్థ 14 మిలియన్ టన్నులు పెట్టడానికి సిద్ధపడుతుందంటే. కేంద్రం ఇచ్చిన సహకారానికి మన సద్వినియోగం చేసుకోవాలన్నారు. గతంలో కూడా స్టీల్ ప్లాంట్ సమస్యలపై టీడీపీ పార్లమెంట్లో పోరాడింది సాధించిందన్నారు. కూటమి మీద నమ్మకంతో ఇన్నాళ్లు, కార్మికులు సహకరించారని, అందుకు అనుగుణంగా కేంద్ర ప్రభుత్వం సహకరించిందని చెప్పారు. కేంద్రంలో పెద్దలకు స్టీల్ ప్లాంట్ ప్రాధాన్యత సెంటిమెంట్ గురించి బలంగా చెప్పగలిగాం అన్నారు. ఈ పెట్టుబడితో ఆంధ్ర ప్రజల సెంటిమెంట్ తొ పాటు, దేశ ప్రగతి కూడా ఇందులో ఉందని విషయాన్ని చెప్పాం అని పేర్కొన్నారు. వైసిపి గెలిస్తే, కేంద్రం మెడలు వంచుతామని గతంలో చెప్పి ఏం చేశారో చూశారో ప్రజలు తెలుసుకున్నారన్నారు. ప్రభుత్వం మారిన ఏడు నెలలు, మేము సాధించామంటే ఏం మార్పు వచ్చిందో ప్రజలు గమనించారని చెప్పారు. సమావేశంలో రాష్ట్ర కో-ఆపరేటివ్ ఆయిల్ సీడ్స్ గ్రోవర్స్ ఫెడరేషన్ చైర్మన్ జిల్లా తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు గండి బాబ్జి, శాసనమండలి సభ్యులు వేపాడ చిరంజీవి రావు, జిల్లా ప్రధాన కార్యదర్శి పోలమరశెట్టి శ్రీనివాసరావు, రాష్ట్ర ఎన్టీఆర్ వైద్య సేవ చైర్మన్ దక్షిణ నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ సీతంరాజు సుధాకర్ పాల్గొన్నారు.

## విశాఖ స్టీల్ ప్లాంట్ ప్యాకేజీ వెనక మతలబ్ ఏమిటి?

### సూటిగా ప్రశ్నించిన మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్

**విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం :** విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం కేంద్రం రూ.11,440 కోట్ల ప్యాకేజీ ప్రకటించడం సంతోషంగానే ఉన్నా, అది అప్పులకే సరిపోదని, ఆ మొత్తంతో స్టీల్ ప్లాంట్ ఏ మాత్రం గట్టెక్కే పరిస్థితి లేదని వైయస్సార్‌సీపీ విశాఖ జిల్లా అధ్యక్షుడు, మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ స్పష్టం చేశారు. ప్రధానంగా మూడు అంశాలు విశాఖ స్టీల్ ప్లాంట్‌కు క్యాపిటివ్ మైన్స్, ప్లాంట్‌ను సెయిల్‌లో విలీనం చేయడం, సంస్థను ప్రైవేటీకరించబోం అన్న వాటిపై కేంద్రం స్పష్టత ఇవ్వలేదని ఆయన గుర్తు చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపేస్తున్నట్టు కేంద్రం వెంటనే స్పష్టమైన ప్రకటన చేయాలని శనివారం విశాఖలో వైసీపీ కార్యాలయంలో మీడియాతో మాట్లాడిన మాజీ మంత్రి డిమాండ్ చేశారు. విశాఖ స్టీల్ ప్లాంట్ రూ.25 వేల కోట్ల లోటులో ఉన్న నేపథ్యంలో, కేంద్రం ఇప్పుడు ప్రకటించిన రూ.11,440 కోట్ల ప్యాకేజీపై కార్మికుల్లో అనేక అనుమానాలు ఉన్నాయన్నారు. వాటిని నివృత్తి చేయని కూటమి నేతలు, ఏదో యుద్ధం గెల్చినట్లు సంబరాలు చేసుకోవడం విడ్డూరంగా ఉందన్నారు. సగానికి సగం తగ్గిన కార్మికులతో 7.2 మిలియన్ టన్నుల సామర్థ్యంతో ఉన్న స్టీల్ ప్లాంట్‌ను పూర్తి కెపాసిటీతో నడవడం సాధ్యమయ్యే పనికాదని, స్టీల్ ప్లాంట్‌ను కాపాడుకోవాలంటే సొంత గనులు (క్యాపిటివ్ మైన్స్) కేటాయించాలి. అలాగే సంస్థను సెయిల్‌లో విలీనం చేయాలి. మూడేళ్ల ట్యాక్స్ హాలీడే ప్రకటించాలన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కోసం కేంద్రం ప్రకటించిన రూ.11,440 కోట్ల ప్యాకేజీ పీకల్లోతు కష్టాలు, నష్టాల్లో ఉన్న విశాఖ స్టీల్ ప్లాంట్‌కి ఆక్సిజన్‌గా పని చేస్తుందని భావిస్తున్నామన్నారు. అంతేతప్ప సంస్థ కష్టాలు తీరిపోవని, సంస్థ కార్మికుల మాట కూడా ఇదే అన్నారు. 7.2 మిలియన్ టన్నుల కెపాసిటీ ఉన్న ఈ ప్లాంట్ ఇప్పుడు కేవలం 4.2 మిలియన్ టన్నుల కెపాసిటీతోనే పని చేస్తోందన్నారు. 20 వేల మంది ఉద్యోగులకు గానూ, 12 వేల మంది మాత్రమే పని చేస్తున్నారన్నారు. వారిలోనూ 4 వేల మంది త్వరలో వదవీ విరమణ చేస్తున్నారని, మరో 1000 మందికి వీఆర్ఎస్ ఇవ్వాలని నిర్ణయించారన్నారు. వీటన్నింటి నేపథ్యంలో స్టీల్ ప్లాంట్ తిరిగి ఎలా నిలబడుతుంది? ఎలా పని చేస్తుందని ప్రశ్నించారు. విశాఖ స్టీల్ ప్లాంట్ ఇప్పటికే రూ.25 వేల కోట్ల లోటును ఎదుర్కొంటోందని, ముడి సరుకు సరఫరా చేసిన వెండర్స్ బకాయి రూ.7 వేల కోట్లు, వాటి కోసం బ్యాంకుల నుంచి తీసుకున్న రుణాలు, ఆ రుణాలకు వడ్డీలు, ఉద్యోగులకు బకాయి పడ్డ వేతనాలు రూ.1600 కోట్లు, వీఆర్ఎస్ అమలు, వివిధ రకాల బెనిఫిట్స్ అన్నీ కలిపి మరో రూ.1000 కోట్లు. ఇవన్నీ కలిపి దాదాపు రూ.25 వేల కోట్లు అవసరం. మరి అలాంటప్పుడు ఇప్పుడు ప్రకటించిన ప్యాకేజీ ఏ మూలకు సరిపోతుందన్నారు. కేంద్రం ప్రకటించిన సాయం మొత్తం అప్పులకే సరిపోకపోతే ప్లాంట్‌ను ఎలా నడపాలన్నారు. ఇంకా ఇప్పటి వరకు స్టీల్ ప్లాంట్ వివిధ పన్నుల రూపంలో రూ.55 వేల కోట్లు చెల్లించిందన్నారు. అందుకే గడిచిన మూడేళ్లకు సంబంధించి ట్యాక్స్ హాలిడే ఇవ్వాలని, ఆ విధంగా దాదాపు రూ.10 వేల కోట్లకు వెసులుబాటు కలుగుతుందని మాజీ మంత్రి గుడివాడ అమర్‌నాథ్ వివరించారు.

## విశాఖ ఉక్కు కోసం 11,440 కోట్లు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి కృతజ్ఞతలు

**విశాలాంధ్ర - పెదగంట్యాడ :** విశాఖ ఉక్కు కోసం ₹11,440 కోట్లు ప్రకటించిన కేంద్ర ప్రభుత్వానికి, ఇందుకు నిరంతరం కృషి చేసిన ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడుకు, ఉప ముఖ్యమంత్రివర్యులు పవన్ కళ్యాణ్‌కు, రాష్ట్ర నాయకులకు స్టీల్ ప్లాంట్ ఎంప్లాయిస్ ధన్యవాదములు తెలియజేసారు. స్టీల్ ప్లాంట్‌కు ప్యాకేజీ ప్రకటించడంలో కీలక పాత్ర పోషించిన జనసేన పార్టీ అధ్యక్షులు, డిప్యూటీ సీఎం శ్రీ పవన్ కళ్యాణ్ గారికి కృతజ్ఞతగా స్టీల్ ప్లాంట్ మెయిన్ గేట్ దగ్గర అమృత రావు గారి విగ్రహానికి పూలమాల వేశారు. పవన్ కళ్యాణ్ గారి ఫ్లెక్సీ కి జనసేనపార్టీ పిఎసి సభ్యులు, గాజువాక నియోజకవర్గం ఇంచార్జ్ శ్రీ కోన తాతారావు గారి ఆధ్వర్యంలో పాలాభిషేకం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జనసేన నాయకులు, స్టీల్ ప్లాంట్ ఎంప్లాయిస్ జనసైనికులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌కి ప్రణవ్ గోపాల్ నివాళులు

**విశాలాంధ్ర - విశాఖ :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, దివంగత ముఖ్యమంత్రి స్వర్గీయ నంద మూరి తారక రామారావు వర్ధంతిని పురస్కరించుకొని ఆర్కే బీచ్ వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహానికి వీఎంఆర్డీఏ చైర్ పర్సన్ ఎంవీ ప్రణవ్ గోపాల్ పూలమాల వేసి నివాళులు అర్పించారు.

## సంక్షేమ సంస్కర్త ఎన్టీఆర్

### ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు

**విశాలాంధ్ర - విశాఖ సిటీ :** పేదలకు సంక్షేమ పథకాలను పరిచయం చేసిన సంస్కర్త అన్న ఎన్టీఆర్ అని భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు పేర్కొన్నారు. 29 వ వర్ధంతి సందర్భంగా శనివారం రామకృష్ణ బీచ్ దగ్గర ఎన్టీఆర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించిన అనంతరం ఆయన మీడియాతో మాట్లాడారు. సమాజమే దేవాలయం.. ప్రజలే దేవుళ్లు అనే నినాదంతో రాజకీయ పార్టీ పెట్టిన 9 నెలల్లోనే 100 ఏళ్ల చరిత్ర గల కాంగ్రెస్ పార్టీని కూకటి వేళ్లతో సహా పెకిలించిన ఘనత ఎన్టీఆర్ కే దక్కుతుందని చెప్పారు. తెలుగు జాతి ఖ్యాతిని ప్రపంచం నలుమూలలకు ప్రసరింపజేసిన ఎన్టీఆర్ కారణజన్ముడని కొనియాడారు. ఎన్టీఆర్ ఆశయాలను కొనసాగిస్తూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి లోకేష్ లు కోటి పార్టీ సభ్యత్వాలతో ప్రభంజనం సృష్టించారని చెప్పారు. పార్టీకి వెన్నెముకగా నిలిచిన కార్యకర్తల కోసం ఏ రాజకీయ పార్టీలో లేని విధంగా సంక్షేమ నిధిని ఏర్పాటు చేసిన ఘనత లోకేష్ కు దక్కుతుందన్నారు. తెలుగువారి ఆరాధ్య దైవంగా, ఆపదలో ఆదుకున్న అన్నలా ఎన్టీఆర్ ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. ఆంధ్రుల హక్కుగా సాధించు కున్న విశాఖ ఉక్కు కర్మాగారానికి రూ.11,440 కోట్ల పునరుజ్జీవ ప్యాకేజీకి చంద్రబాబు కృషే ప్రధాన కారణమన్నారు. ఎంపీ ఎం.శ్రీభరత్, వి.ఎం.ఆర్.డి.ఎ. చైర్మన్ ఎం. ప్రణవ గోపాల్, పార్టీ జిల్లా అధ్యక్షుడు గండి బాబ్జి, ఎన్టీఆర్ వైద్య సేవా ట్రస్ట్ చైర్మన్ సీతంరాజు సుధాకర్, జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీను తదితరులు పాల్గొన్నారు.

## గొట్టిపల్లిలో రీ సర్వే

**విశాలాంధ్ర - ఆనందపురం :** మండల లోని గొట్టిపల్లి రెవిన్యూలో సోమవారం నుండి రీ సర్వే ప్రారంభి స్తామని మండల తాసిల్దార్ పేర్లి శ్యామ్ ప్రసాద్ తెలిపారు. 5 బృందాలు సర్వేయిర్‌లతో పనులు మొదలు పెడుతున్నామని రైతులందరూ అందుబాటులో ఉండాలని సర్వేలతో పాటు వీఆర్వోలు ఈ సర్వేలో పాల్గొంటారని తెలిపారు. సర్వేయర్లతో పాటు స్థానిక విఆర్ఓ సుమలత అందుబాటులో ఉంటారని ఏమైనా సందేహాలు ఉంటే విఆర్ఓని సంప్రదించమని తెలిపారు.

## సోమవారం సర్వీస్ ప్రొవైడర్ల మేళ

**విశాలాంధ్ర - భీమిలి :** జీవీఎంసీ భీమిలీ జోన్ -1 కార్యాలయంలో సోమవారం మధ్యానం 2:00 గంటలకు మెప్మా మరియు హెరామ్ ట్రయాంగిల్ సంయుక్త ఆధ్వర్యం లో సర్వీస్ ప్రొవై దర్లను ఇ-కామర్స్ ప్లాట్ఫామ్లోకి ఆన్బోర్డ్ చేయడానికి జోన్-1 పరిధిలో ఉన్న వివిధ సర్వీస్ ప్రొవైడర్ లకు సర్వీస్ ప్రొవైడర్ల మేళ నిర్వహించడం జరుగుతుంది.సర్వీస్ ప్రొవై దర్లకు శిక్షణ అనంతరం హెరామ్ ట్రయాంగిల్ సంస్థ వారి యాప్ ద్వారా సర్వీస్ ప్రొవైడర్లను ఆన్ బోర్డ్ చేయడం జరుగుతుంది. మొదటి దశలో వడ్రంగులు, ప్లంబింగ్ సేవలు, విద్యుత్ సేవలు, ఉపకరణాలు (వీటిలో ఎసి, రిఫ్రిజిరేటర్/వాషింగ్ మెషీన్ వాటర్ ప్యూరిఫైయర్, గీజర్ ఉంటాయి.

# 1586,08,58,235/- అంచనా వ్యయంతో జెడ్పీ బడ్జెట్ ఆమోదం

**విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ :** 2025-26 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించి అంచనాల బడ్జట్ , వ్యయాలను సభ్యుల ఆమోదం కోసం జిల్లా పరిషత్ సర్వ సభ్య సమావేశం శనివారం జరిగింది. జిల్లా పరిషత్ ఛైర్ పర్సన్ అధ్యక్షతన స్థాయీ సంఘ సమావేశాలుతో పాటు జిల్లా ప్రజా పరిషత్ సర్వ సభ్య సమావేశం శనివారం ఉదయం జిల్లా పరిషత్ సమావేశ మందిరంలో జరిగింది. ఈ సంధర్భముగా గ్రామీణాభివృద్ధి, పంచాయతీరాజ్ పనులు , ఆర్థిక ప్రణాళికలు, తదితర అంశాలపై చర్చ జరిగింది. ఈ సంధర్భముగా జెడ్పీ ఛైర్పర్సన్ మాట్లాడుతూ సంవత్సరముకు ఒక సారి బడ్జట్ సమావేశం జరుగుతుందని అదేవిధంగా 2025-26 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించి అంచానాల బడ్జట్ మరియు వ్యయాలను సభ్యుల ఆమోదం కోరకు నేడు ప్రవేశ పెట్టడం జరిగిందన్నారు. జిల్లా పరిషత్ కు సంబంధించి భవనాలు, అతిథి గృహాలు, షాప్ లు, మరియు స్థలాలు ఎవిధంగా అభివృద్ధి చేయాలనే విషయమై సూచనలు సలహాలు, సభ్యుల నుండి కోరారు. ఇతర రాష్ట్రాలలో జరుగుతున్నఅభివృద్ధి కార్యాక్రమాలను అధ్యయనం చేసెందుకు సభ్యులను తీసుకు వేళ్లెందుకు ప్రయత్నస్తామన్నారు. జిల్లా పరిషత్ ముఖ్య కార్యానిర్వహణ అధికారి మాట్లాడుతూ ఉమ్మిడి విశాఖ జిల్లాలో జిల్లా పరిషత్ నకు సంబంధించి 19 అతిథి గృహాలు ఉన్నాయని వాటిలో కొన్ని మరమ్మత్తులు చేయించి మరలా వినియోగంలోకి తీసుకొనివస్తామన్నారు. మెయింటెన్స్ లో ఇంబ్బందులు లేకుండా నిధులు మంజూరు చేస్తామన్నారు. ఆధాయ వనరులు పెంచుకునేలా, సంస్థ ఆస్తులు పూర్తి స్థాయిలో వినియోగంలోకి తీసుకు వచ్చేలా సభ్యులు సూచనలు, సలహాలు ఇవ్వాలన్నారు. అనంతరం 2024-25 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించి సవరణ బడ్జట్, మరియు 2025-26 ఆర్థిక సంవత్సరమునకు సంబంధించి అంచనా ఆధాయం రూ.1589,13,81,635/- మరియు అంచనా వ్యయం రూ.1586,08,58,235/- లకు సంబంధించి సభ్యులు ఆమోదం తెలిపారు. ఈ సమావేశంలో శాసనసభ్యులు రేగం మత్స్యలింగం, ఎమ్మెల్సీ వరుదు కళ్యాణి, గవర కార్పొరేషన్ చైర్మన్ మల్లా సురేంద్ర, కొప్పుల వెలమ కార్పొరేషన్ చైర్మన్ పిడి విజయకుమార్, జడ్పిటిసిలు, ఎంపీపీలు, సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అభివృద్ధికి నిధులిచ్చిన ప్రధానికి ధన్యవాదాలు : ప్రదీప్‌కుమార్

**విశాలాంధ్ర - మధురవాడ :** విశాఖ స్టీల్ ప్లాంట్‌కి ప్రత్యేక నిధులు కేటాయింపు తో పాటు ఇటీవల విశాఖ పర్యటనలో లక్షలాది కోట్లతో పలు అభివృద్ధి పనులకు శంకు స్థాపనలు చేపట్టిన మన ప్రియతమ ప్రధాని నరేంద్ర మోడీ కి రాష్ట్ర ప్రజలు హర్షం ప్రకటిస్తున్నారని రాష్ట్ర దళిత మోర్చా మాజీ ఎగ్జిక్యూటివ్ సభ్యులు తాతిపూడి ప్రదీప్ కుమార్ శనివారం ఓ ప్రకటనలో తెలిపారు. విశాఖ ఉక్కు ఆంధ్రుల హక్కు అనే నినాదంతో ఉద్యమించి సాధించుకున్న స్టీల్ ప్లాంట్ అభివృద్ధి కోసం ఎందరు ఎన్నీ ప్రయత్నాలు చేసినా గత ప్రభుత్వాలు పట్టించుకో లేదు. కానీ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం విశాఖ ప్రజల ఆకాంక్షలను దృష్టిలో వుంచు కొని ప్రధాని నరేంద్ర మోడీ ఆంధ్రప్రదేశ్కు గతంలో కూడా ప్రత్యేక నిధులు ఇస్తూనే వచ్చారు. కానీ ఇంతవరకు రాష్ట్రంలో అధికారంలో వున్న పార్టీలు ఆ కేటాయింపులను ప్రజలకు తెలపక పోగా ఎప్పుడు బిజెపిని తప్పువట్టి మాట్లాడడమే తప్ప కేంద్ర ప్రభుత్వం ఇచ్చిన నిధులు ప్రజలకు తెలియ చేయని ప్రభుత్వాల నే మనం చూసాం. కానీ నేడు స్టీల్ ప్లాంట్ కు ప్రత్యేక నిధులు కేటాయించటమే గాక విశాఖ ప్రజలను ఆదుకోవడంలో ఎప్పుడు కేంద్ర ప్రభుత్వం ముందుంటుంది అని నరేంద్ర మోడీ తెలియజేయట మే గాక అనేక సంక్షేమ పథకాలు ప్రత్యేక రైల్వే జోన్ ఏర్పాటుకు కూడా కేంద్ర ప్రభుత్వం చేసిందని. ఇటువంటి సుపరిపాలన అందిస్తున్న నరేంద్ర మోడీ పరిపాల దేశానికి సుభిక్షం. అని తన పత్రికాప్రకటనలో తెలిపారు.

## అవకతవకలు ఉంటే చర్యలు తప్పవు

**విశాలాంధ్ర - గోపాలపట్నం :** గ్రేటర్ విశాఖ సింహాద్రి నాథుని బంగారు ఆభరణాలు అవక తవకలు ఉన్నాయని రాష్ట్ర దేవాదాయ శాఖ కమిషనర్ కు ఫిర్యాదు అందింది. వచ్చిన ఫిర్యాదు పై కమిషనర్ జోన్ 1 ఆర్.జేసి, జ్యువలరీ వెర్ఫికేషన్ అధికారిని నియమించింది. మొన్నటి నుండి సింహాచలం దేవస్థానంకు సంబంధించి అన్ని జ్యువలరీ పుస్తకాల్లో ఉన్న ఆభరణాలు వారి తూనికలు సరిగా నమోదు అయ్యాయా లేదా అన్న తదితర అంశాలను ను జ్యువలరీ తనిఖీ అధికారి పళ్లంరాజు నమోదు చేస్తున్నారు. పిదప రికార్డుల్లో ఉన్న ఆభరణాలు సరిగా తూనికలు సరిగా ఉన్నవి లేనివి రికార్డు చేస్తామని ఆయన అన్నారు. 2024 మార్చ్ లో ఓ అధికారి ఇక్కడ 10 రోజులు తనిఖీలు చేశారని అయితే రికార్డులు ఎందుకు నమోదు చేయలేదో తెలియలేదు అన్నారు. స్వామివారి అభరణాల్లో ఆవక తవకలు ఉంటే చర్యలు తప్పవని అంటున్నారు. అదేవిధంగా రాష్ట్రంలో ఉన్న ప్రముఖ దేవాలయాల్లో ఉన్న ఆభరణాలు డిజిటైలేజేషన్ చేసేందుకు సన్నాహలు చేస్తాం అన్నారు. అలానే ఒకవేళ డిజిటైలెజేషన్ వీలు కాకుంటే కనీసం ఆభరణం ఫోటో వాటి వివరాలు ప్రత్యేక పుస్తకంలో ఉండే విధంగా ఏర్పాటు చేస్తాం అన్నారు.

## ప్రధాని నరేంద్ర మోడీకి ధన్యవాదములు తెలిపిన బీజేపీ నాయకులు

**విశాలాంధ్ర - ఆనందపురం :** ఆనందపురం మండలంలో వెల్లంకి బిజేపి పార్టీ కార్యాలయంలో బిజేపి నాయకులు విశాఖ జిల్లా కిసాన్ మోర్చ అధ్యక్షులు పి.వి.వి.ప్రసాదరావు పట్నాయక్ రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ ఉప్పాడ అప్పారావు, మండల పార్టీ అధ్యక్షులు పిల్లా విజయ, బిజేపి నాయకులు మీసాల రాము నాయుడు, మాట్లాడుతూ విశాఖ స్టీల్ ప్లాంట్ పునరుద్దరణ కు నష్టాలను అధికమించి, స్టీల్ ప్లాంట్ ను పూర్తిస్థాయిలో లాభాల బాట పెట్టేందుకు రూ.11,440 కోట్ల రివైవల్ ప్యాకేజీని ప్రకటించడంపై ప్రధానమంత్రి నరేంద్ర మోడీ కి ధన్యవాదములు తెలియజేశారు. ఆంధ్రప్రదేశ్ అభివృద్ధిపై ఎన్డీఏ కూటమి ప్రభుత్వంకి ఉన్న చిత్తశుద్ధికి ఇదే నిదర్శనమని ఈ సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫోటోకి పాలాభిషేకం చేశారు.బిజేపి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ దగ్గుబాటి పురందేశ్వరి,రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ , కేంద్ర ఆర్థిక శాఖ మంత్రి శ్రీమతి నిర్మల సీతారామన్ గారికి, కేంద్ర ఉక్కు, భారీ పరిశ్రమల శాఖ మంత్రి డి.కుమారస్వామికి, ధన్యవాదములు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న బిజేపి ఆనందపురం మండల నాయకులు కె.వి.వి.కృష్ణారావు, (గోపి) బోర శ్రీను గండ్రేడ్డి వెంకటరావు,మాధబత్తుల బుజ్జి, బంక సీతాం నాయుడు, డి.పి.జె.వి. రత్నం (డి.పి. రాజు) గుడిలోవ నీటి సంఘం డైరెక్టర్ కొలుసు శ్రీను,పిల్లా సూర్యనారాయణ, డి.సుధాకర్ వర్మ మళ్లరావు కృష్ణ, తాటి శెట్టి బాను, దుర్గసత్యనారయణ, కె.వి.వి.సూర్యనారాయణ, బిజేపి కార్యకర్తలు పాల్గొన్నారు.

## కరకు సత్తిరాజుకు అశ్రునివాళి



**విశాలాంధ్ర - మల్కాపురం :** ప్రముఖ రచయిత, కవి గ్రంథాలయ కమిటీ సభ్యులు మరియు ప్రముఖ రంగస్థల కళాకారులు కరకు సత్తిరాజు దివ్య స్మృతికి నివాళిగా శనివారం మల్కాపురం శాఖా గ్రంథాలయంలో సంస్మ రణ సభ నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన జిల్లా గ్రంథాలయ కమిటీ కార్యదర్శి ఆర్.సి.హెచ్. వెంకటరావు మాట్లాడుతూ సత్తి రాజు గ్రంథాలయాలకు చేసిన సేవ మరువలేనిది అని అన్నారు. సత్తి రాజు అముద్రిత రచనలను ప్రచురించవలసిన అవసరం ఉందని అన్నారు. సమావేశంలో ప్రముఖ పాత్రికేయులు సుంకర చలపతిరావు మాట్లాడుతూ సత్తి రాజు రచించిన దువ్వాడ రైల్వే స్టేషన్ రచనను అన్ని గ్రంథాలయాల్లోనూ ఉంచాలని అన్నారు. పౌర హక్కుల సంఘం జిల్లా అధ్యక్షులు టి.శ్రీరామ్మూర్తి మాట్లాడుతూ సత్తిరాజు గారు సాంస్కృతిక కార్యక్రమాల ద్వారా, సాహిత్యం ద్వారా సమాజాన్ని చైతన్యం పరిచారని అన్నారు. ప్రముఖ కార్మిక నాయకులు బి.సత్యానందం మాట్లాడుతూ - సత్తిరాజు ఆదర్శాలను అనుసరించాలని అన్నారు. సమావేశంలో గ్రంథాలయాధికారి వి.అజయ్ కుమార్, జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పి.ఎస్ భాగ్యలక్ష్మి, సీనియర్ ప్రోగ్రామ్ అధికారి వై.అనసూయా దేవి, ప్రముఖ పాత్రికేయులు కె.వి.ఎల్. నరసింహం, గోపాలపట్నం గ్రంథాలయాధికారి ఎన్.వి. నరసింహం, షిప్ యార్డ్ గ్రంథాలయాధికారి బి.కనకరాజు, గాజువాక గ్రంథాలయాధికారిణి చంద్రకళ, స్థానిక నాయకులు, పాఠకులు, చిన్నారులు పాల్గొని సత్తిరాజు గారితో తమ అనుబంధాన్ని గుర్తు చేసు కున్నారు. కరకు సత్తిరాజు గారు ఈనెల 15వ తేదీన ఆకస్మికంగా తుది శ్వాస విడిచిన సంగతి తెలిసిందే. ఈ సందర్భంగా సత్తి రాజు గారి మృతికి సంతాప సూచకంగా రెండు నిమిషాలు మౌనం పాటించారు.

## తెలుగు వారి ఆత్మ గౌరవానికి ప్రతీక యన్‌టిఆర్



**విశాలాంధ్ర - గాజువాక :** విశాఖ ఉక్కు శ్రామిక సంఘం యూనియన్ టియన్‌టియు సి ఆద్వర్యంలో యన్‌టిఆర్ 29వ వర్ధంతి సందర్భంగా శనివారం ఆయన చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.యూనియన్ ప్రధాన కార్యదర్శి, పార్వతీ పురం తెలుగు దేశం పార్టీ పరిశీలకులు ఉక్కు నగరం లో జరిగిన కార్యక్రమంలో మాట్లాడుతూ తెలుగు వారి ఆత్మ గౌరవం వానికి ప్రతీక అని, ప్రపంచం లో తెలుగు వారికి గుర్తింపు తీసుకు వచ్చిన మహా నేత మాజీ ముఖ్యమంత్రి, తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ పద్మశ్రీ నందమూరి తారక రామారావు అన్నారు. ఆయన బడుగు బలహీన వర్గాల అభ్యున్నతికి కృషి చేసారన్నారు. ఈ సందర్భంగా సంఘిటీత, అసంఘటిత కార్మికులు, మహిళలు పాల్గొన్నా సభకు యూనియన్ అధ్యక్షుడు.యమ్ కోటేశ్వర రెడ్డి అద్యక్ష వహించిన మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మాగారం కష్టాలు ఉన్న రెండు సందర్భంగా, 1999 సం, నుంచి, 2025 సంవత్సరలోను, అన్న యన్‌టిఆర్ స్థాపించిన తెలుగుదేశం పార్టీ కేంద్ర ప్రభుత్వం పై ఒత్తిడి తెచ్చి ఆదుకున్న ఘనతను ఉక్కు కార్మికవర్గం ఎప్పటికీ మర్చిపోలేని సంఘటనలు చిరస్థాయిగా నిలిచిపోయేవిఅని తెలిపారు. యూనియన్ అధనపు ప్రధాన కార్యదర్శి లు బొడ్డు రమణ, కె.వేణు గోపాల్ రెడ్డి, ఆర్గనైజేషన్ అధ్యక్షులు సిహెచ్‌వి రమణ డిప్యూటీ జనరల్ సెక్రటరీ లు పంచదార్ల పెంటారావు,జి ముత్యాలు యాదవ్, ఉపాధ్యక్షుడు సి హెచ్ అప్పారావు, జె.జాన్, బి.సోమేశ్వరరావు, కార్యదర్శిలు పేర్ల నూకరాజు, వై.రాజు.ఇవి నాయుడు, బసాఅప్పలస్వామి రెడ్డి, కోన రాజు, లోవ రాజు, జి.శ్రీను, యమ్ లక్ష్మి పి.రమణమ్మ, విజయ, భారతి అధికసంఖ్యలో యూనియన్ సభ్యులు పాల్గొన్నారు.

## స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ - స్వచ్ఛ విశాఖ

**విశాలాంధ్ర - భీమిలి :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర ముఖ్య మంత్రి నారా చంద్రబాబు నాయుడు ప్రతి నెల మూడవ శనివారం స్వచ్ఛతదినం గా ప్రకటించిన సందర్భంగా జిల్లా కలెక్టర్ మరియు జి.వి.ఎం.సి కమిషనర్ ఆదేశానుసారం జోన్ 1 భీమిలి పరిధి 3 వ వార్డులో గల శ్రీపొట్టిశ్రీరాములు పార్కు వద్ద జోనల్ కమిషనర్ వారి ఆధ్వర్యంలో వివిధ పరిశుభ్రత కార్యక్రమాలు నిర్వహించారు. ముందుగా అక్కడకు విచ్చేసిన వారందరితో స్వచ్ఛత ప్రతిజ్ఞ చేయించారు. పరిసరాల పరిశుభ్రత కోసం సమాజంలో ప్రతి ఒక్కరు తమవంతు కృషి చేయాలని కోరారు. అందరూ కలిసి పార్కును పరిశుభ్రం చేశారు. ఈ కార్యక్రమంలో జోనల్ కమిషనర్ శ్రీమతి ప్రేమ ప్రసన్న వాణి తో పాటు కార్పొరేటర్ శ్రీమతి గంటా అప్పలకొండ టిడిపి నాయకులు గంటా నూకరాజు జోనల్ స్థాయి విభాగపు అధికారులు, ఇతర జోనల్ సిబ్బంది, సచివాలయ సిబ్బంది, స్వచ్ఛంధ సంస్థల సభ్యులు, ప్రజలు పాల్గొన్నారు.

## స్వచ్ఛ విశాఖ నిరంతర కార్యక్రమం : వీఎంఆర్డీఏ చైర్మన్ ప్రణవ్ గోపాల్

**విశాలాంధ్ర - విశాఖ :** వీఎంఆర్డీఏలో శనివారం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివాస్ - స్వచ్ఛ విశాఖ కార్యక్రమాన్ని నిర్వహించారు. వీఎంఆర్డీఏ సెంట్రల్ పార్కులో చైర్ పర్సన్ ఎంవి ప్రణవ్ గోపాల్, మెట్రోపాలిటన్ కమీషనర్ కె.ఎస్. విశ్వనాధన్‌లు పార్కు లోపలి పరిసరాలను శుభ్రపరిచారు. ఈ సందర్భంగా చైర్ పర్సన్ ఎం వి ప్రణవ్ గోపాల్ మాట్లాడుతూ స్వచ్ఛ ఆంధ్రప్రదేశ్ లో భాగంగా పరిసరాలన్నీ పరిశుభ్రంగా ఉంచుకోవాలని రాష్ట్రాన్ని పరిశుభ్రంగా ఉంచితే దేశాన్ని అభివృద్ధి పథంలో నడిపేందుకు కృషి చేసినట్టేనని, ఈ కార్యక్రమము నిరంతరం కొనసాగే ప్రక్రియ అని అన్నారు. ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధిస్తే భవిష్యత్త తరాలకు బంగారు భవిష్యత్తు అందించినట్టేనని, ప్లాస్టిక్ ను సేకరించి రీసైకిల్ చేయటంలో ప్రతి ఒక్కరూ తమ వంతు కృషి చేయాలని కోరారు. మెట్రోపాలిటన్ కమీషనర్ ఉద్యోగులతో ప్రతిజ్ఞ చేయించారు. అనంతరం మాట్లాడుతూ ప్రతి ఉద్యోగి సామాజిక బాధ్యతగా తన పరిసరాలను, కార్యాలయ పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, అనవసరమైన కాగితాలను తొలగించాలని చెప్పారు. దస్త్రాల నిర్వహణ ఎట్టిపరిస్థితుల్లో ఈ- ఆఫీస్ ద్వారా నిర్వహించాలని, గడువు తీరిన దస్త్రాలను సిబ్బంది ఎప్పటికప్పుడు రికార్డ్ రూమ్ కి తరలించే విధముగా చూడాలని అధికారులను ఆదేశించారు. వాణిజ్య సముదాయాల్లోని దూకాణాల్లో ప్లాస్టిక్ వినియోగాన్ని నిషేధించడంలో సహకరించాలని, తప్పని సరిగా క్లాత్ బ్యాగ్స్ లేదా కాగితపు సంచులను మాత్రమే ఉపయోగించాలని అన్నారు. పొడి చెత్త, తడి చెత్తలను సేకరించడానికి వేర్వేరు చెత్త బుట్టలను వినియోగించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో సంయుక్త కమీషనర్ రమేష్, ముఖ్య ప్రణాళికాధికారి శిల్ప, ప్రధాన ఇంజనీర్ భవానీశంకర్, పర్యవేక్షక ఇంజనీర్ బలరామ రాజు, ముఖ్య గణాంకాధికారి హరిప్రసాద్, డివిజనల్ ఫారెస్ట్ ఆఫీసర్ శివానీ, అధికారులు, సిబ్బంది తదిరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికుల సేవలకు చేతులెత్తి నమస్కరించాలి : ఎమ్మెల్యే పంచకర్ల

**విశాలాంధ్ర - పెందుర్తి :** దేశ సరిహద్దుల్లో జవాన్లు, జనావాసాల్లో పారిశుధ్య కార్మికులు సమాజానికి అందిస్తున్న సేవలకు చేతులెత్తి నమస్కరించాలని పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు అన్నారు. జీవీఎంసీ 97వ వార్డు చిన్నముషిడివాడ సత్యా నగర్ పార్కు వద్ద చేపట్టిన స్వచ్ఛ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. స్థానిక కార్పొరేటర్ సేనాపతి వసంత శంకర్రావు, జీవీఎంసీ జోన్ 8 కమిషనర్ హైమావతిలతో కలిసి పరిసరాలను ఎమ్మెల్యే శుభ్రం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పరిసరాలు పరిశుభ్రతను అందరూ బాధ్యతగా చేపట్టాలని, ముఖ్యంగా మహిళలు కీలకపాత్ర పోషించాలని సూచించారు. ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు, ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ రాష్ట్రాన్ని సమగ్రంగా అభివృద్ధి చేసేందుకు కంకణ బుద్ధులై పని చేస్తున్నారని పేర్కొన్నారు. విశాఖ స్టీల్ ప్లాంట్ కు 11,400 కోట్ల రూపాయలు ప్యాకేజీ ప్రకటించి విమర్శకుల నోళ్లు మూయించారని వెల్లడించారు. ముఖ్యమంత్రి చంద్రబాబు అధికారంలో ఉంటే అటు ప్రభుత్వఅధికారులతో పాటు ప్రజా ప్రతినిధులకు కూడా ఖాళీ ఉండదని నిరంతరం అభివృద్ధి పనులు చేయిస్తూనే ఉంటారని స్పష్టం చేశారు. అందరికీ తెల్లారేక జీవన యానం ప్రారంభమైతే పారిశుద్ధ కార్మికులకు అర్ధరాత్రి నుండి పనులు ప్రారంభ మవుతాయని, వారి సేవలు వెలకట్ట లేనివని పేర్కొన్నారు. కార్పొరేటర్ సేనాపతి వసంత శంకర్రావు మాట్లాడుతూ పరిసరాల పరిశుభ్రత తోనే సంపూర్ణ ఆరోగ్య సిద్ధిస్తుందని, ఆ దిశగా అందరూ సహకరిం చాలని పిలుపునిచ్చారు. కార్యక్రమంలో టిడిపి నాయకులు అవగడ్డ అప్పలనాయుడు జనసేన నాయకులు సేనాపతి సోమశేఖర్, గొర్లె అప్పారావు, ఆర్ఎస్ నాయుడు పాల్గొన్నారు.

## ఘనంగా డీపీఎల్ క్రికెట్ పోటీలు

**విశాలాంధ్ర - పద్మనాభం :** మండలం లో దుక్కవాని పాలెం గ్రామంలో డిపిఎల్ క్రికెట్ పోటీలు నిర్వహిస్తునమని హరి డిజిటల్ వారు తెలిపారు.గ్రామంలో మొత్తం కలిపి మూడు టీములుగా ఏర్పాటు చేసుకొని ప్రతి సంవత్సరం లాగే ఈ సంవత్సరం కూడా ఈ పోటీలను నిర్వహిస్తున్నామని పోటీలకు ఆర్గనైజింగ్ చేస్తున్నవారు ఎస్ఎంజి ఈవెంట్ హరి డిజిటల్ వారి తండ్రి జ్ఞాపకార్థం గా ఏర్పాటు చేశారు. చదువుతోపాటు క్రీడల్లో కూడా రాణించాలని ఈ సందర్భంగా తెలియపరిచారు రు అనంతరం గెలిచిన టీములకు బహుమతులు అందజేశారు.

## వీఎంఆర్డీఏ కార్యదర్శిగా మురళీకృష్ణ బాధ్యతల స్వీకరణ

**విశాలాంధ్ర - విశాఖ :** వీఎంఆర్డీఏ కార్యదర్శిగా పార్వతీపురం తోటపల్లి బ్యారేజ్ యూనిట్ - డిప్యూటీ కలెక్టర్‌గా పనిచేస్తున్న పి. మురళీకృష్ణ శనివారం బాధ్యతలు స్వీక రించారు. గత కొన్నా ళ్లుగా ఈ పోస్టు ఖాళీగా ఉంది. పలువురు ఈ పోస్టులోకి వచ్చేందుకు ప్రయత్నాలు చేశారు. ఎట్టకేలకు మురళీకృష్ణను ప్రభుత్వం నియమించింది.

## స్టీల్ ప్లాంట్ కు నిధుల కేటాయింపులో పవన్ కళ్యాణ్ కృషి వుంది

**విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ :** విశాఖ స్టీల్ ప్లాంట్ కు నిదుర కేటాయింపు విషయంలో జనసేన అధినేత పవన్ కళ్యాణ్ క్రృషి ఎంతో ఉందని ఆ పార్టీ నాయకులు వర్షం వ్యక్తం చేశారు. విశాఖ ఉక్కు కర్మాగారం కు కేంద్రం ప్యాకేజీ ప్రకటించిన నేపథ్యంలో జనసేన పార్టీ కార్యాలయంలో శనివారం ఎమ్మెల్యేలు, పార్టీ శ్రేణులు సంబరాలు నిర్వహించారు.

## హెల్త్ యాప్‌లో వ్యక్తిగత ఆరోగ్య రికార్డుల ఫీచర్

**విశాలాంధ్ర - విశాఖపట్నం :** హెల్త్ రికార్డ్స్ ఫీచర్ భారత ప్రభుత్వ ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ (ఏబీడియం)కు అనుగుణ్యంగా ఉండేలా, వినియోగదారులు తమ ఆరోగ్య డేటాను సురక్షితంగా, సమర్థవంతంగా నిర్వహించడానికి వీలు కల్పిస్తూ భారతదేశంలో అతిపెద్ద వినియోగదారు ఎలక్ట్రానిక్స్ బ్రాండ్ అయిన సామ్‌సంగ్ వినియోగదారులు తమ ఆరోగ్యాన్ని మరింత సమగ్రంగా నిర్వహించడంలో సహాయపడటానికి సామ్ సంగ్ హెల్త్ యాప్‌లో హెల్త్ రికార్డ్స్ ఫీచర్‌ను జోడించినట్లు ప్రకటించింది. వినియోగదారులు తమ ఆయుష్మాన్ భారత్ హెల్త్ అకౌంట్ (ఏ బి హెచ్ ఎ) ను నేరుగా సామ్‌సంగ్ హెల్త్ మొబైల్ యాప్ ద్వారా సృష్టించి యాక్సెస్ చేయడానికి హెల్త్ రికార్డ్స్ ఫీచర్ వీలు కల్పిస్తుందని సామ్సంగ్ ప్రతినిధి వెల్లడించారు. భారతదేశం అంతటా ఆరోగ్య సంరక్షణ సంస్థలు రూపొందించే తమ ఆరోగ్య డేటాను వినియోగదారులు ఇప్పుడు సులభంగా నిర్వహించ వచ్చునన్నారు. ఇది వ్యక్తులు తమ వ్యక్తిగత ఆరోగ్య రికార్డులను నిర్వహించే విధానాన్ని మారుస్తుందని, దేశ డిజిటల్ హెల్త్ ఎకోసిస్టమ్‌తో సజావైన, సురక్షితమైన ఏకీకరణను అందించడం ద్వారా తన వినియోగదారు లకు సాధికారత కల్పించడానికి సామ్‌సంగ్ చేపట్టిన ఈ కొత్త కార్యక్రమం భారత ప్రభుత్వ ఆయుష్మాన్ భారత్ డిజిటల్ మిషన్ (ఏబీడియం) ప్రాజెక్ట్‌తో అనుసంధానించబడిందని చెప్పారు.

## ఇకపై ప్రతి ఏటా సంక్రాంతి సంబరాలు

### స్టీల్ ప్లాంట్ నిధుల విడుదలలో మా పాత్ర ఉంది

### మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు

**విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ :** పండగ సందర్భంగా ఏయూ ఇంజనీరింగ్ కాలేజీ గ్రౌండ్ లో నిర్వహించిన సంక్రాంతి సంబరాలు ప్రజల నుంచి మంచి ఆదరణ లభించిందని, ఇకపై ప్రతి ఏటా సంక్రాంతి సంబరాలు నిర్వహిస్తామని మాజీ ఎంపీ జీవీఎల్ నరసింహారావు అన్నారు. శనివారం ఆయన స్థానిక హోటల్ లో జరిగిన విలేకరుల సమావేశంలో మాట్లాడారు. సంక్రాంతికి సొంత ఊరు వెళ్లలేని కుటుంబాలు ఇక్కడ సంబరాల్లో పాల్గొని ఆనందంగా గడిపారన్నారు. ప్రజలు బాగా ఆదరించడం వల్ల ప్రతి సంవత్సరం సంబరాలు నిర్వహించాలని భావిస్తున్నామన్నారు. సంబరాల్లో భాగంగా సైబర్ క్రైమ్ మీద సదస్సు నిర్వహించి ప్రజల్లో అవగాహన కల్పించమన్నారు. ఎంతోమంది సైబర్ నేరస్తుల మాయలో పడి కోట్లాది రూపాయలు పోగొట్టుకుంటున్నారని తెలిపారు.కేంద్ర ప్రభుత్వం సైబర్ క్రైమ్ పై పెట్టిన నిబంధనల పై రిజర్వ్ బ్యాంక్, స్టేట్ బ్యాంక్, పోలీస్ అధికారులతో అవగాహన కల్పించామన్నారు. గతంలో కంటే సైబర్ క్రైమ్ పది రెట్లు పెరిగిందన్నారు.రాష్ట్ర, దేశ స్థాయిలో దీని గురించి అవగాహన సదస్సు లు ఏర్పాటు చేయాలని ఆలోచన వుందన్నారు. ఒక మాఫియా లాగ సైబర్ క్రైమ్ జరుగుతుందన్నారు.విశాఖస్టీల్ ప్లాంట్‌కు 11440 కోట్లు ప్యాకేజీ విడుదల చేయడం చాలా సంతోషంగా ఉందన్నారు. ప్లాంట్ నిలదొక్కుకునేందుకే ఈ నిధులు కేటాయించారన్నారు. స్టీల్ ప్లాంట్ నిధులు విడుదల చేయాలని కోరుతూ నేను కూడా పార్లమెంటు లో ప్రస్తావన చేసానని, ఇందులో నేను భాగస్వామ్యం కావడం సంతోషంగా ఉందన్నారు. గత ప్రభుత్వం ఈ విషయం ప్రస్తావించక పోవడం వల్లే నిధులు రాలేదని అభిప్రాయం వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అన్ని విధాలా అభివృద్ధి కార్యక్రమాలు చేపడుతుందని, కేంద్రం నుంచి పూర్తి మద్దతు వుందన్నారు.డబల్ ఇంజన్ సర్కారు ద్వారా ముందుకు వెళుతుంది అన్నారు. అమరావతి కి నిధులు, రామాయపట్నం పోర్ట్, గ్రీన్ హైడ్రోజన్ ఎన్ టిపిసి లాంటి అభివృద్ధి కార్యక్రమాలన్నిటికీ నిధులు కేటాయిస్తుంది అన్నారు. మోడీ పాలన స్వర్ణ యుగం అని తెలిపారు.

## పలు కార్యక్రమాల్లో పాల్గొన్న జడ్పీటీసీ గాడు వెంకటప్పుడు

**విశాలాంధ్ర - తగరపువలస :** టి.నగరపాలెము గ్రామము లో ఎన్టీఆర్ 29వ వర్థంతి వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్య క్రమంలో మండల తెలుగు దేశం పార్టీ నాయకులు డిఎఎస్ రాజు, జడ్పీటీసీ గాడు వెంకటప్పడు, గుద్దాల యల్లయ్య, అనిల్ ప్రసాద్ భీమిలి మండల కూటమి నాయకులు, కార్యకర్తలు, టి.నగర పాలెము తెలుగు దేశం పార్టీ నాయకులు కార్యకర్తలు అభిమానులు అందరూ పాల్గొన్నారు. అనంతరం సింగనబంద గ్రామ పంచాయతీలో స్వచ్ఛ ఆంధ్ర-స్వచ్ఛ దివస్ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భీమిలి జడ్పిటిసి గాడు వెంకటప్పడు గారు, సింగనబంద సర్పంచ్ గాడు వెంకటనారాయణ, ఎంపీటీసీ తుపాకుల పైడిరాజు, గుద్దాల ఎల్లయ్య మరియు సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పోలో లెక్సస్ ఇండియా

**విశాలాంధ్ర - విశాఖపట్నం :** రాబోయే రోజుల్లో తమ సంస్థ నుంచి రాబోతన్న అద్భుతమైన ఉత్పత్తులను, వాటి ప్రత్యేకతలను భారత్ మొబిలిటీ గ్లోబల్ ఎక్స్‌పో 2025లో లెక్సస్ ఇండియా ఆవిష్కరించినట్టు ఆ సంస్థ ప్రతినిధి చెప్పారు. ఇవి ప్రత్యేకంగా లగ్జరీని సరికొత్తగా పునర్ని ర్వచించాయన్నారు. లెక్సస్ ఇండియా లగ్జరీ కార్లని సొంతం చేసుకున్న వారికి అసమానమైన డ్రైవింగ్ అనుభవాన్ని అందిస్తాయని, స్థిరమైన మొబిలిటీని అందిస్తూనే సరికొత్త అనుభవాన్ని అందిస్తాయన్నారు. ఇంకా ఎన్నో ప్రత్యేకతలు, స్పెషల్ ఫీచర్స్ కలిగిన ఈ లగ్జరీ కార్లు... ఎక్స్ పో లో 'మేకింగ్ లగ్జరీ పర్సనల్' అనే నినాదాన్ని ప్రత్యేకంగా ప్రదర్శించాయన్నారు. రాబోయే రోజుల్లో ఎలక్ట్రిఫికేషన్, సస్టైనబులిటీతో కూడిన మొబిలిటీకి లెక్సస్ ఇండియా కట్టుబడి ఉందని, అదే సమయంలో ప్రామాణికమైన, శుద్ధి చేయబడిన, ఓమోటేనాషి, ఎంగేజింగ్ మరియు ఉహాత్మకమైన విలువలను బలోపేతం చేస్తుంది. మల్టీ పాత్ వే అప్రోచ్ తో సిద్ధమైన హాల్ 5 వద్ద ఉన్న పెవిలియన్, ఫ్యూచర్ జోన్, లైఫ్ స్టైల్ జోన్ మరియు హైబ్రిడ్ జోన్ అనే మూడు విభిన్న జోన్లను కలిగి ఉండి ,సందర్శకులకు లగ్జరీ తో కూడిన స్టైల్ మరియు ఆకర్షణీయమైన భవిష్యత్తును అన్వేషించే అవకాశాన్ని అందిస్తుందని చెప్పారు.

## మండలంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం

**విశాలాంధ్ర - అనందపురం :** ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా తీసుకున్న కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ప్రతి మూడు నెలలకు ఒకసారి వచ్ఛదనంపరిశుభ్రతలో భాగంగా స్వచ్ఛ ఆంధ్ర దినోత్సవం కార్యక్రమం ప్రతి నెలలో మూడవ శనివారం నిర్వహించడం జరుగుతుందని మండల ఎంపీడీవో జానకి తెలిపారు. శనివారం మండలంలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీనివాస రావు కుసులు వాడ, గొట్టిపల్లి, పంచాయతీ పరిధిలో ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమంలో పాల్గొని అందరితో ప్రతిజ్ఞ చేయించారు. అందులో భాగంగా మండలంలో అన్ని గ్రామాల్లో ఈ కార్యక్రమం నిర్వహించామని, చెత్తను క్లియర్ చేసి గ్రామాలను శుభ్ర పరచడం ప్రతి ఒక్కరి బాధ్యతని వాటితో పాటు మరుగుదొడ్లు కూడా శుభ్రపరచి ప్రజలకు అవగాహన కార్యక్రమం కల్పించాలని ఈ సందర్భంగా తెలిపారు.అలాగే కుసులవాడ పంచాయతీ పరిధిలో జిల్లా పంచాయతీ అధికారి శ్రీని వాస్ ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. మండల కేంద్రంలో ఎంపీడీవో జానకి , పిటివిఆర్డి సత్యనారాయణ, పంచాయతీ కార్యదర్శులు, స్థానిక సర్పంచులు సచివాలయం సిబ్బంది పాల్గొన్నారు. అలాగే బంటుపల్లి గ్రామ పంచాయతీ పరిధిలో పారిశుద్ధ్య కార్మికులు, ప్రజలు ఆధ్వర్యంలో స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం ఘనంగా నిర్వహించామని పంచాయతీ కార్యదర్శి షేక్ షమ్ము తెలిపారు.

## జీవామృతాలతో అధిక దిగుబడులు

**విశాలాంధ్ర - ఆనందపురం :** రైతులు రసాయనక ఎరువులకు బదులు జీవామృతాలతో పెట్టుబడులు తగ్గి అధిక దిగుబడులు సాధించవచ్చునని వ్యవసాయ రీజనల్ అధికారి ప్రకాష్ పేర్కొన్నారు. శనివారం ఆనందపురం మండలం పాలవలస గ్రామంలో రీజనల్ అధికారి ప్రకాష్ జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి మోహన రావు రైతుల కాంపాక్ట్ బ్లాక్ లో రబీ డ్రై సోయింగ్ పై అవగాహన సదస్సు లో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా రీజనల్ అధికారి ప్రకాష్ రబీ డ్రై సోయింగ్ పై రైతులకు అవగాహన కల్పించి రైతులతో 5 రకాల ప్రధాన పంటలతో పాటు రక్షక పంటలుగా మొక్కజొన్న, జొన్న ఎర వంటలుగా బంతి వేసి సాగు చేయడం వలన నిరంతరం ఆదాయం తో పాటు పురుగులు తెగుళ్ల బెడద తగ్గి అధిక లాభాలు సాధించవచ్చునన్నారు. జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి మోహనరావు ద్రవజీవమృతం తయారీపై రైతులకు అవగాహన కల్పించారు. అనంతరం జిల్లా ప్రకృతి వ్యవసాయ అధికారి మోహనరావు మాట్లాడుతూ రైతులు రసాయనిక ఎరువులు కి బదులుగా ద్రవజీవమృతం, ఘనజీవామృతం వాడడం వలన వ్యవసాయ పెట్టుబడులు తగ్గి రైతులకు అధిక దిగుబడులు సాధించవచ్చు అన్నారు.ప్రకృతి వ్యవసాయం లో పండించే పంటలకు అధిక డిమాండ్ ఉండడం వలన మరింత ఎక్కువ ఆదాయం పొందే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయని వివరిస్తూ రైతులు అందరూ ప్రకృతి వ్యవసాయం చేసే విధంగా రైతులను ప్రోత్సహించారు. ఈ కార్యక్రమం లో ఎస్ఎఫ్ఏ చక్రవర్తి మోడల్ మేకర్ రామారావు , ఐసిఆర్పి నాగమణి పాల్గొన్నారు.

## స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ముమ్మన

**విశాలాంధ్ర - పెందుర్తి :** జీవీఎంసీ 95వ వార్డు పురుషోత్తపురం, హౌసింగ్ బోర్డ్ కోలని పార్కు నందు ప్రభుత్వం ఆదేశాల మేరకు శనివారం నాడు నిర్వహించిన స్వచ్ఛ్ ఆంధ్ర స్వచ్ఛ దివస్ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా బిజెపి నేత,స్థానిక జీవీఎంసీ 95వ వార్డు కార్పొరేటర్ ముమ్మన దేముడు పాల్గొన్నారు. పరిశుభ్రత కోసం, సింగల్ యూస్ ప్లాస్టిక్ నిషేధం కోసం అవగాహన కార్యక్రమం ప్రతిజ్ఞ చేసి స్వచ్ఛభారత్ కార్యక్రమాలను కార్పొరేటర్ ప్రారంభించారు. అనంతరం పారిశుద్ధ్య కార్మికులతో కలిసి కార్పొరేటర్ ముమ్మన పరిసరాలను శుభ్రం చేశారు. కార్పొరేటర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం స్వచ్ఛ ఆంధ్ర - స్వచ్ఛ దివస్ కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని,ప్రతి ఒక్కరు పరిసరాలను శుభ్రంగా ఉంచుకోవాలని, ప్లాస్టిక్ కవర్లు బదులుగా గుడ్డ,నార సంచులను మాత్రమే వినియోగించాలని తెలిపారు. కార్యక్రమంలో (చినముషిడివాడ మండలం) బిజెపి 95, 97వ వార్డుల అధ్యక్షులు చిక్కాల సతీష్, బీజేవైఎం విశాఖ జిల్లా ఉపాధ్యక్షులు బొడ్డు గురునాథ్, కోలనీ ప్రతినిధులు, 95వ వార్డు శానిటేషన్ ఇన్స్పెక్టర్ శివప్రసాద్, శానిటేషన్ సెక్రటరీలు, పారిశుద్ధ్య కార్మికులు తదితరులు పాల్గొన్నారు.

## వియన్నా ఇలోయిలో సిటీలకు స్కూట్ విమాన సర్వీసులు

**విశాలాంధ్ర- విశాఖపట్నం :** ప్రయాణికులకు మరిన్ని గమ్యస్థానాలకు మంచి ధరకుఅవకాశాన్ని అందిస్తూ సింగపూర్ ఎయిర్‌లైన్స్ (ఎస్ ఐ ఏ) యొక్క తక్కువ-ధర అనుబంధ సంస్థ అయిన స్కూట్ ఈ రోజు ఆస్ట్రియాలోని వియన్నా మరియు ఫిలిప్పీన్స్‌లోని ఇలోయిలో సిటీకి నేరుగా విమాన సేవలను ప్రారంభించినట్లు ప్రకటించింది. బోయింగ్ 787-8 డ్రీమ్‌లైనర్‌లో వియన్నాకు వారానికి మూడుసార్లు విమానాలు 3 జూన్ 2025న ప్రారంభమవుతాయని, ఇది రెండు క్యాబిన్ తరగతుల్లో 329 మంది ప్రయాణికుల సామర్థ్యాన్ని కలిగి ఉంటుందని స్కూట్ ప్రాంతీయ ప్రతినిధి లెస్లీ థంగ్ వెల్లడించారు. ఇలోయిలోనగరానికి విమానాలు112 సీట్ల ఎంబ్రేయర్ ఈ 190 ఈ2 విమానంలో 14 ఏప్రిల్ 2025న ప్రారంభంలో వారానికి రెండుసార్లతో మొదలై, క్రమంగా జూన్ 2025 నుండి వారానికి నాలుగు సార్లకు పెరుగుతుందన్నారు. తమ నెట్‌వర్క్‌ను విస్తరించడానికి ప్రపంచవ్యాప్తంగా ఉన్న కొత్త గమ్యస్థానాలకు ప్రయాణికులను సరసమైన ధర తో కనెక్ట్ చేయడానికి కట్టుబడి ఉన్నామన్నారు. సింగపూర్ వియన్నా మధ్య డైరెక్ట్ విమానాలను అందించే ఏకైక ఎయిర్‌లైన్‌గా, సెలవుల సమయంలో జూన్ నుండి ఈ కొత్త సేవను ప్రవేశపెట్టడం పట్ల ఆయన సంతోషం వ్యక్తం చేశారు. ఇలోయిలో సిటీకి డైరెక్ట్ ఫ్లైట్‌లను ప్రారంభించడంతో, ఆగ్నేయాసియాలోని మరిన్ని నగరాలను సందర్శించడానికి మరియు కొత్త ప్రయాణ అనుభవాలను ప్రారంభించడానికి వీలు కలుగుతుందని చెప్పారు.

## హిందూస్తాన్ షిప్ యార్డ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో క్రీడా పోటీలు

**విశాలాంధ్ర - మల్కాపురం :** నూతన సంవత్సరం పుష్కరించుకొని హిందూస్తాన్ షిప్ యార్డ్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో వివిధ క్రీడల పోటీలు నిర్వహించు కున్నారు. శనివారం క్రికెట్, బాడ్మింటన్, చెస్, కార్రోమ్స్ ఫైనల్ పోటలలో విజేతలకు షీల్డు లు అంద జేయడం జరిగింది. ఈ కార్యక్రమం నకు ముఖ్య అతిధిగా చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ హేమంత్ ఖత్రి మాట్లాడుతూ క్రీడలు మానసిక ఉల్లాసానికి ఎంతో ఉపయోగకరమని ప్రతీ ఉద్యోగి రోజులో కనీసం ఒకగంట క్రీడలు కోసం కేటాయించాలని వాటికీ కావలసిన మౌలికసదుపాయాలు పూర్తిగా కాలనీ లో ఉన్నాయి అని తెలియజేసారు. ఈ కార్యక్రమం లో డైరెక్టర్స్ గిరిదీప్ సింగ్, వెంకటేశ్వర్లు, రాకేష్ ప్రసాద్, మరియు ఉన్నతాధికారులు ఉద్యోగులు తదితరులు పాల్గొన్నారు.

## ఎన్టీఆర్‌కు ఘన నివాళులర్పించిన టీడీపీ నేతలు

**విశాలాంధ్ర - మల్కాపురం :** హిందుస్థాన్ షిప్ యార్డ్ టిఎన్‌టియూసీ యూనియన్ ఆధ్వర్యంలో టిడిపి వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 29వ వర్ధంతిని పరిష్కరించుకొని శనివారం సంస్థ వారంలో ఏర్పాటు చేసిన కార్యక్రమానికి టిఎన్‌టియుసి జిల్లా అధ్యక్షులు నక్క లక్ష్మణరావు, ఉపాధ్యక్షులు ఎం.వి రమణ ముఖ్య అతిథులుగా పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూల మాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో సంస్థ యూనియన్ నాయకులు, కార్మికులు పాల్గొన్నారు.



**పెందుర్తి :** తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు, ఆంధ్రుల ఆరాధ్య నటుడు, స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి సందర్భంగా టిడిపి నేతలు ఘన నివాళులర్పించారు. పెందుర్తి జంక్షన్ లో గల ఎన్టీఆర్ విగ్రహానికి పెందుర్తి టిడిపి ఇంచార్జ్ గండి బాబ్జి, 96 వార్డ్ కార్పొరేటర్లపప జీవీఎంసీ ఫ్లోర్ లీడర్ పీలా శ్రీనివాసరావు, బల్ల శ్రీనివాసరావు, సేనాపతి శంకర్రావు, వార్డ్ అధ్యక్షులు వేగి పరమేశ్వరరావు, మండల అధ్యక్షులు కరకదేవుడు, సుఖవాసి అజయ్, తెలుగు యువత అధ్యక్షులు 96 వార్డ్ పీలా జితేంద్ర, రెడ్డి నారాయణరావు, కోరుబిల్లి సుందర్ రావు, పెంటకోట రాజేంద్రప్రసాద్, ఆళ్ల రమేష్, వేగి గోవింద, అయితంశెట్టి నూకరాజు, దాట్ల మధు అక్కిరెడ్డి నాగేష్, అవగడ్డ అప్పలనాయుడు, గొంప త్రినాథ్, నరసింహారావు, మడక పార్వతి, సర్పంచులు ఎంపీటీసీలు, తెలుగుదేశం పార్టీ నాయకులు పూలమాలలు వేసి, సమాజానికి ఆయన అందించిన సేవలను ప్రస్తుతించారు. అనంతరం లయోలా ఓల్డ్ ఏజ్ హోమ్ వద్ద పళ్ళు దుప్పట్లు పంపిణీ చేశారు.

**పెదగంట్యాద :** నట సార్వభౌముడు, తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపక అధ్యక్షులు,శఖ పురుషుడు, మాజీ ముఖ్య మంత్రి స్వర్గీయ శ్రీ నందమూరి తారక రామారావు గారి 29 వ వర్ధంతి సందర్భంగా ఈ రోజు 75వ వార్డు కార్పొ రేటర్ శ్రీమతి పులి లక్ష్మిబాయి వెంకట రమణా రెడ్డి ఆధ్వ ర్యములో 75వ వార్డు తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో స్మృత్యాంజలి కార్యక్రమం నిర్వహించారు. ముందుగా ఎన్టీఆర్ గారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు అనంతరం కార్పొరేటర్ గారు మాట్లాడుతూ తెలుగు జాతికి ప్రపంచ వ్యాప్త గుర్తిపు తెచ్చిన మహానుభావుడు, ఆడపిల్లలకు తల్లితండ్రుల ఆస్తిలో హక్కు కల్పించి అందరి చేత అన్నా అనిపించుకున్న యుగ పురుషుడు స్వర్గీయ నందమూరి తారక రామారావు గారు అని ప్రస్తుత కేంద్ర ప్రభుత్వం ఆయన సేవలకు భారత రత్న పురస్కారం ప్రకటించాలి అని అన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖ పార్లమెంటరీ నియోజకవర్గ టీడీపీ ఉపాధ్యక్షులు పులి వెంకట రమణారెడ్డి 75వ వార్డు అధ్యక్ష కార్యదర్శులు నమ్మి అప్పారావు, దొమ్మేటి పెరుమాళ్,పెద్దాడ సోము నాయుడు, ములకల పల్లి పెంటయ్య, గొందేసి సత్యారావు, టేకేటి అప్పా రావు, మొల్లి రమణ, మొల్లి అప్పల నాయుడు, పులి శ్రీరామ రెడ్డి, ఊరుకుటి అప్పల రాజున బారు సింహాద్రి, కేత మురళి, అప్పల రెడ్డి , మొల్లి అప్పారావు, జె వి స్వామి,న్ కే రమణ ,అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

**భీమిలి :** పల్లె పల్లెకు, గ్రామ గ్రామానికి రాజకీయ చైతన్యాన్ని కల్పించి ప్రాంతీయ పార్టీల రూపకల్పనకు నాంది పలికిన యుగపురుషుడు డా. నందమూరి తారక రామారావు అని భీమిలి జోన్ 3వ డివిజన్ అధ్యక్షులు, రాష్ట్ర కార్యదర్శి గంటా నూకరాజు అన్నారు. తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు పద్మశ్రీ ఎన్టీఆర్ 29వ వర్ధంతి సందర్భంగా 3వ డివిజన్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో భాగంగా చిన్న బజారు జంక్షన్ కూడలిలో ఉన్న ఎన్టీఆర్ నిలువెత్తు విగ్రహానికి, పార్టీ కార్యాలయంలో చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో ఉన్న రోగులకు, పేదలకు పళ్ళు, పాలు, బిస్కెట్స్ పంపిణీ చేసిన అనంతరం గంటా నూకరాజు మాట్లాడుతూ పేదల గుండెచప్పుడు ఎన్టీఆర్ అని అన్నారు. తెలుగుదేశం పార్టీని స్థాపించి తొమ్మిది నెలలోనే అధికారంలోకి వచ్చిన పార్టీ టిడిపి అని అన్నారు. నాలుగు దశబ్దాలకు పైగా తెలుగు ప్రజలు పార్టీతో అండగా ఉంటూ ముందుండి నడిపించడంలో కీలకపాత్ర పోషించారని అన్నారు. రాష్ట్రంలో రాజకీయ చైతన్యానికి తెలుగుదేశం పార్టీ నాంది పలికిందని అన్నారు. దేశంలో ఏ రాజకీయ ప్రాంతీయ పార్టీకి లేనివిధంగా కోటిమంది క్రియాశీల సభ్యత్వాలు కలిగిన పార్టీ టిడిపి అని అన్నారు. బిజెపి భీమిలి నియోజకవర్గం ఇంచార్జ్ కంటుబుక్త రామానాయుడు మాట్లాడుతూ కూటమి ప్రభుత్వంలో అన్ని వర్గాల ప్రజలకు న్యాయం జరిగేవిధంగా రూపకల్పన జరుగుతుందని అన్నారు. ఎన్టీఆర్ యుగపురుషుడని రాజకీయ విప్లవానికి తెరతీసిన నాయకుడు ఎన్టీఆర్ అని అన్నారు. టిడిపి సీనియర్ నాయకులు గాడు సన్యాసినాయుడు మాట్లాడుతూ తెలుగుదేశం ఒక రాజకీయ విశ్వవిద్యాలయం అని అన్నారు. పార్టీ ఆవిర్భావం నుండి నేటివరకు రాష్ట్ర వ్యాప్తంగా కొన్ని వేలమందిని రాజకీయ జిజ్ఞాసులుగా తయారుచేసిన పార్టీ అని అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతి సందర్భంగా వీరాభిమాని ఏనుగుతల వెంకటరమణను శాలువాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కౌన్సిలర్ చురకల రమణ, నాయకులు కాసరపు నాగరాజు, మారోజు సంజీవకుమార్, కనకల అప్పలనాయుడు, పుక్కళ్ళ లక్ష్మీ కుమారి, నల్లి పైడిరాజు, నక్కిళ్ల సోమరాజు,వాడమొదలు సత్యారావు, కొక్కిరి అప్పన్న, అప్పికొండ నూకరాజు, అప్పికొండ నర్సింగరావు, వియ్యపు పోతురాజు, నెక్కెళ్ళ వెంకటరావు, మహేష్,బొడ్డు రమేష్, కందుల సుందర్ రావు, పైడిపల్లి ఎల్లయ్యమ్మ, పైడిపల్లి నర్సింగరావు, మట్టా కొండ, సన్నిబాబు, కృష్ణారావు మాస్టారు, శ్రీనివాసరావు మాస్టర్, కొక్కిరి నూకరాజు, తెడ్డు సింహాద్రి, వాసుపల్లి వంశీ తదితరులు పాల్గొన్నారు.

**మల్కాపురం :** పారిశ్రామిక ప్రాంతం పరిధి 59 వ వార్డు హిమాచల్ నగర్ లో తెలుగుదేశం దేశం పార్టీ వ్యవస్థాపకులు రాష్ట్ర మాజీ ముఖ్యమంత్రి స్వర్గీయ నందమూరి తారక రామారావు 29వ వర్ధంతి పురస్కరించుకొని టి ఎన్ టి. యూసి నాయకులు ఉరుకుటి మహేష్ ఆధ్వర్యంలో ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాలు వేసి ఘనంగా నివాళులర్పించారు ఈ కార్యక్రమంలో ఆదారిరాజు

శంకర్ నరేష్ కోలా వెంకటరమణ శ్రీరామ్ మూర్తి రమణ తేజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

**ఆనందపురం :** ఆనందపురం మండలం వేములవలస పాత పంచాయతీ ఆఫీస్ , లోడగలవానిపాలెం వద్ద ఉన్న ఎన్టీఆర్ విగ్రహం వద్ద తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకుడు నందమూరి తారక రామారావు 19వ వర్ధంతి వేడుకలను శని వారం నాయకులు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో భీమిలి నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ సీనియర్ నాయకులు, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ కోరాడ రాజబాబు పాల్గొని విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఆనందపురం మండల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఉన్న రోగులకు పండ్లు, రొట్టు, పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో తర్లు వాడ సర్పంచ్ బి ఆర్ బి నాయుడు, తాట్రాజు అప్పారావు, గంద్రెడ్డి సోంబాబు, బమ్మిడి ఉమా, మాజీ వైస్ ఎంపీపీ మీసాల సత్యనారాయణ, లోడగల వెంకట్రావు, పోతిన గోవిందు, లోడగల రమణ,నిమ్మల అప్పలరాజు, జనసేన, బిజెపి పార్టీ ముఖ్య నాయకులు, కూటమి కార్యకర్తలు, ఎన్టీఆర్ అభిమానులు తదితరులు పాల్గొన్నారు.